
ప్రజాశక్తి
శుక్రవారం 18 ఏప్రిల్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





'ఉపాధి'లో సామాజిక తనిఖీ

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :వలేటివారిపాలెం ఉపాధి హామీ కార్యాలయంలో గురువారం జరిగిన ఉపాదిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక నామమాత్రంగా జరిగింది. ఈ సమావేశానికి డ్వామా పీడీ గంగాభవాని, జిల్లా విజిలెన్స్ అధికారి విజయలక్ష్మి హాజరయ్యారు. మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో ఏప్రిల్ 1.2003 నుండి మార్చి 31: 2024 వరకూ జరిగిన పనులకు సామాజిక తనిఖీ బందం తనిఖీ చేపట్టింది. మండలంలో 1210 పనులకు గానూ 14:70 కోట్లు పనులు చేశారు. అయితే ఎక్కడా అక్రమాలు జరగలేదనట్లు రూ. 2 లక్షలు మాత్రమే అక్రమాలు జరిగినట్లు రికవరీకి ఆదేశించారు.. కోట్లలో పనులు చేస్తే లక్షల్లో రికవరి చూపిండపై విమర్శలు వినిపిస్తున్నాయి. కార్యక్రమంలో డ్వామా పీడీ గంగాభవాని, జిల్లా విజిలెన్స్ అదికారిణి విజయలక్ష్మి, ఎస్ఆర్పి ఆవులయ్య ఏపీడీ బాబూరావు, ఎంపీడీఓ నరేంద్రదేవ్ ఏపీఓలు ఉమామహేష్ దయాసాగర్ ఉన్నారు.



దస్త్రాలు పరిశీలిస్తున్న పీడీ గంగాభవాని

రబీకి 3.69 లక్షల ఎకరాలకు నీరు

- ◆41టిఎంసిలు కేటాయింపు
- ◆ మే5 నుంచి నీరు విడుదల
- ◆మేజర్ ఇరిగేషన్‌కు రూ.18 కోట్లు విడుదల
- ◆సిఎంతో మాట్లాడి లస్కర్లకు జీతాలు ఇప్పిస్తాం
- ◆తప్పు జరిగితే ఇరిగేషన్ అధికారులే బాధ్యులు
- ◆ఐఎబి ఏకగ్రీవ తీర్మానం



ఐఎబి సమావేశంలో మాట్లాడుతోన్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సోమశిల ప్రాజెక్టు నుంచి రెండో పంట (రబీ) సాగుకు 3.69 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని, అందుకు 41 టిఎంసిల నీరు కేటాయించాలని ఇరిగేషన్ అడ్వయిజరీబోర్డు (ఐఎబి) ఏక గ్రీవ తీర్మానం చేసింది. గురువారం స్థానిక జెడ్‌పి మీటింగ్‌లో కలెక్టర్ ఒ. ఆనంద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంఎల్‌ఎలు, ప్రాజెక్టు డైరెక్టర్లు, సాగునీటి సంఘాల అధ్యక్షులు తదితరులు రెండో పంటకు సంబందించి చర్చలు జరిపారు. తొలి పంట ఖరీఫ్‌కు 5.51 లక్షల ఎకరాలకు 55 టిఎంసిలు కేటాయించామని, 4.40 లక్షల ఎకరాలకు 39 టిఎంసిలు వినియోగించారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ప్రస్తుతం సోమశిల జలాశయంలో 52.653 టిఎంసిలు నీటి నిల్వలున్నాయని, కనిగిరి, సర్వేపల్లి రిజర్వాయర్‌లో 3.615 టిఎంసిలు ఉన్నాయి. 12 టిఎంసిలు అవసరాలకు పోను, 43 టిఎంసిలు నీరు ఉండే అవకాశం ఉంది. దీనిని ఉపయోగిం చుకోని రెండో పంటకు సాగునీరు ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదనలు సమావేశంలో పెట్టారు. పెన్నా డెల్టా ఆయకట్టు 2.47 లక్షలు ఉండగా అందులో 2 లక్షల ఎకరాలకు 23.530 టిఎంసిలు, కనుపూరు కాలువ 66 ఎకరాలకు గాను, 25 వేల ఎకరాలకు 2.940 టిఎంసిలు, కావలి కాలువ 74 వేల ఎకరాలకు, 74 ఎకరాలకు 8.710 టిఎంసిలు, ఎస్‌ఎస్ సి కాలువ 98.093 ఎకరాలకు కేవల 35వేల ఎకరాలకు 4.120 టిఎంసిలు, దక్షణ కాలువ 35,490 ఎకరాలకు 35 వేల ఎకరాలకు 4.120 టిఎంసిలు నీటిని విడుదల చేయాలని అదికారులు కోరారు. మొత్తం సోమశిల పరిధిలో 5,20,583 ఎకరాలు ఉంటే రెండో పంటలకు 3.60 వేల ఎకరాలకు మాత్రమే నీటిని విడుదల చేయ డానికి అవకాశం ఉందని, అందుకోసం 43.420 టిఎంసిలు మాత్రమే ఇచ్చే అవకాశం ఉందని అధికారులు ప్రతిపాదనలు చేశారు. మొత్తం చర్చించిన తరువాత మంత్రి రామనారాయణరెడ్డి 3.60 లక్షల ఎకరాలకు 41 టిఎంసిల నీటిని కేటాయిస్తూ సాగునీటి సలహామండలిలో తీర్మానిం చినట్లు మంత్రి వెల్లడించారు. మే 5 నుండి నారుమళ్లకు నీటిని విడుదల చేయనున్న, అప్పటిలోగా బోర్లు, కాలువల కింద నారుమళ్లు వేసుకోవచ్చున్నారు. ఎంఎల్‌ఎ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, సర్వేపల్లి, నెల్లూరు రూరల్, కోవూరు, ఉదయగిరి, కావలి ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోటం రెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కాకర్ల సురేష్, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, ప్రాజెక్టు, డిస్ట్రిబ్యూటరీ, నీటిసంఘాల అధ్యక్షులు, రైతు సంఘాల నాయకులు, అధికారులు హాజరయ్యారు.



సమావేశానికి హాజరైన సాగునీటి సంఘాల చైర్మన్లు, అధికారులు

రొయ్యలు, చేపల చెరువులకు నీరు ఇవ్వలేం : మంత్రి

సోమశిల, కండలేరు ప్రాజెక్టుల పరిధిలో వరిసాగుకు మాత్రమే నీటిని విడుదల చేయడం జరుగుతుందని, రొయ్యలు, చేపల చెరువులకు నీరు ఇవ్వలేమని స్పష్టం చేశారు. ఎక్కడైనా నీరు వృథా చేస్తే ఇరిగేషన్ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నీటి నిర్వహణ ద్వారా కేటాయించిన నీటిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. లస్కర్లకు నాలుగు సంవత్సరాల నుండి జీతాలు ఇవ్వలేని, సిఎంతో మాట్లాడి జీతాలు ఇప్పించేందుకు కృషిచేస్తామ న్నారు. సుమారు రూ.4.68 కోట్లు బకాయిలున్నా యన్నారు. సోమశిల, కండలేరు జలాశయాల్లో ప్రస్తుత నీటి నిల్వలు, ఎంతమేర రబీ పంటకు నీటిని కేటాయించాలి, చెన్నై, తిరుపతికి తెలుగుగంగ ద్వారా నీటి కేటాయింపులు, సాగునీటి కాలువల నిర్వహణ, పూడికతీత, గుర్రపుడెక్క తొలగింపు, లష్కర్లకు జీతాల బకాయిల చెల్లింపు మొదలైన అంశాలను చర్చించామన్నారు. మైనర్ ఇరిగేషన్ కాలువల పూడికతీత, గుర్రపుడెక్క తొలగింపు పనులను ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టనున్నట్లు మంత్రి చెప్పారు. ఎంపిడిఓలు, డ్వామా సిబ్బంది, ఇరిగేషన్, నీటిసంఘాల అధ్యక్షుల సమన్వయంతో ఈ పనులు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో సాగునీటికాలువ పరిధిలో రైతులు రూ.38కోట్ల నీటిపన్ను బకాయిలు చెల్లించాలని మంత్రి ఆనం చెప్పారు. రైతులందరూ తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలు వేసేలా వ్యవసాయాధికారులు ఈనెల 21 నుండి 30వరకు ముమ్మరంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి 191 కోట్ల రూపాయల విలువైన 1.09 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం రైతుల వద్ద నుండి కొనుగోలు చేసినట్లు మంత్రి చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం విక్రయించిన 24 నుండి 48 గంటల్లోనే రైతుల ఖాతాలకు నగదు జమచేశామన్నారు. గత రెండు రోజుల క్రితం సర్వేపల్లి నియోజ కవర్గంలో కురిసిన వర్షాలు, ఈదురుగాలులకు దెబ్బతిన్న పంటనష్టాన్ని అంచనా వేసి నివేదికను అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నివేదిక ఆధారంగా రైతులను ఆదుకుంటా మని మంత్రి చెప్పారు. సోమశిల, పెన్నాడెల్టా, కండుకూరు కెనాల్ ప్రాజెక్టు కమిటీల ఛైర్మన్లు కేశవచౌదరి, రాజగోపాల్, మన్నెరయ్య, కందుకూరు సబ్‌కలెక్టర్ శ్రీపూజ, ఆత్మకూరు ఆర్‌డిఒ పావని, ఇరిగేషన్, సోమశిల, తెలుగుగంగ ఎస్‌ఈలు దేశ్‌నాయక్, వెంకట రమణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి, ఎపి ఎంఐపి పిడి శ్రీనివాసులు, సోమశిల ఈఈ మల్లికార్జున, సోమశిల, తెలుగుగంగ, ఇరిగేషన్ ఇంజి నీరింగ్ అధికారులు, రైతుసంఘాల నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ కార్తీక్

ప్రజాశక్తి-నెల్లూరు

వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ముందుకు సాగాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సూచించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లు నింపడం, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, యం ఎస్ యం ఈ సర్వే, ఉచిత ఇసుక విధానం, స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.కలెక్టరేట్లోని శంకరన్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ ఇతర అధికారులతో కలసి పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ వేసవి కాలంలో జిల్లాల్లో ఎక్కడా ప్రజలకు త్రాగు నీటి ఇబ్బందులు రాకుండా కలెక్టర్లు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నీటి వనరుల ద్వారా పూర్తిగా నింపుకోవాలని సూచించారు. సోలార్ ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియను జిల్లాల్లో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకా పలు కార్యక్రమాలపై సిఎస్ అధికారులకు సూచనలు చేశారు. ఆర్ డబ్ల్యు ఎస్, విద్యుత్ ఎస్ఈలు వెంకట రమణ, విజయన్, డి ఆర్ డి ఎ పిడి నాగరాజ కుమారి, మైన్స్ డిడి బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శిరీష

గనుల దోపిడీని అరికట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు :సైదాపురం మండలంలో క్వార్ట్జ్ గనులను ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తన చెప్పు చేతుల్లోకి తీసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర సంగీత అకాడమీ మాజీ చైర్మన్ పొట్టేళ్ల శిరీష ఆరోపించారు. గురువారం నెల్లూరులోని జర్నలిస్ట్ భవన్లో ఆమె విలేకర్లతో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ వేమిరెడ్డి అనుచరులు దౌర్జన్యం చేస్తున్నారన్నారు. గత పది నెలలుగా సైదాపురం మండలంలో అనుమతులు ఉన్నా గనులను మూసివేసి, లేని వాటికి తరలించేందుకు అను మతులు ఇచ్చారన్నారు. సైదాపురం మండలంలో వెంటనే అనుమతులు ఉన్న గనులను తెరిపించే ందుకు చరయయలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ప్రజల పక్షాన వైసిపి పోరాడుతుందని హెచ్చరించారు.

గర్భిణి ప్రాణం తీసిన కరెంట్ కంచె..

రహస్యంగా మృతదేహం తరలింపు

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు :రొయ్యల చెరువుకు ఏర్పాటు చేసిన విద్యుత్ కంచె ఓ నిండు గర్భిణీ ప్రాణం తీసింది. రొయ్యల చెరువు యజ మాని గుట్టుచప్పుడు కాకుండా గర్భిణి మతదేహాన్ని త రలించాడు. అత్యంత విషాదకరమైన ఈ దారుణంతో టపల్లిగూడూరు మండలం కోడూరు పంచాయతీ మహా లక్ష్మిపురం గ్రామం సమీపంలోని రొయ్యల గుంటల వద్ద బుధవారం జరిగింది. వివరాల మేరకు నెల్లూరు రూరల్ మండలం అల్లీపురం గ్రామానికి చెందిన లక్ష్మీ నారాయణ మహాలక్ష్మిపురం వద్ద లీజుకు గుంటలు తీ సుకొని రొయ్యల సాగు చేస్తున్నారు.రొయ్యల చెరువు వద్ద గిరిజన కులానికి చెందిన నిరుపేద పోలయ్య, చెం చమ్మ దంపతులు కాపలాగా ఉంటున్నారు. కాగా రొ య్యల చెరువుకు యజమాని లక్షినారాయణ అక్రమంగా విద్యుత్ కంచెను ఏర్పాటు చేసిన విషయం తెలియని చెంచమ్మ (25) విద్యుత్ ఘతానికి గురై అక్కడికక్క డే మృతిచెందింది. మృతురాలు నిండు గర్భి ణీ కావడం అత్యంత విషాదకరం. కాగా కరెంట్ షాక్ త గిలి చెంచమ్మ మరణించిన విషయం తెలుసుకొన్న రొయ్యల చెరువు సాగుదారుడు లక్ష్మీ నారాయణ గుట్టు చప్పుడు కాకుండా మతదేహాన్ని తరలించడం స్థా ని కంగా సంచలనంగా మారింది. దీనిపై పోలీసులు స్పందించి ఘటనపై కూపీ లాగుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా బాధిత కుటుంబానికి న్యాయం చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు


నూతన జిల్లా జడ్జిగా నియమితులైన శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగ్ జడ్జి శ్రీనివాస్‌ను కలెక్టర్ ఒ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్‌లు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా జడ్జికి వారు శుభాకాంక్షలు తెలిపారు.



జిల్లా జడ్జికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా కందుకూరు కోవూరు రోడ్డులోని కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు డెమో కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్రీయ విద్యాలయం స్కూల్ ప్రిన్సిపల్ అర్జున్‌సింగ్ తదితర ఉపాధ్యాయులు ,విద్యార్థులు హాజరయ్యారు. అగ్నిమాపక శాఖ అధికారి బి. వెంకటేశ్వర్లు మాట్లా డుతూ విద్యార్థులు రాబోయే వేసవి లోజరుగు అగ్నప్రమాదాలు గురించి అవగాహన కల్పించారు. బిల్డింగులు ఎతైన భవనాలలో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు విద్యార్థులను ఏ విధంగా రక్షించాలి అనేవి రెస్క్యూ మెథడ్స్ చేసి చూపించారు. తర్వాత అగ్ని ప్రమాదాలందు ఫైట్ సిబ్బంది ఏవిధంగా అగ్ని ప్రమాదాలను తమను తాను రక్షించుకుంటూ ఇతరులను ఏ విధంగా రక్షిస్తూ అగ్ని ప్రమాదాలను ఏ విధంగా ఆర్పుతారో వాహనంతో డెమో చేసి నీటితో డెమో కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం ఆర్టీసీ బస్టాండ్ కోటారెడ్డి నగర్ సెంటర్ లో కరపత్రాలును ప్రజలకు పంపిణీ చేశారు.



అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

చీరలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణ పరిధిలోని దివివారిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతా సమేత కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ట , మహా కుంభాభిషేకం మహోత్సవం కార్యక్రమం సందర్భంగా దివివారిపాలెం ఎస్‌టీ కాలనీ వాసులకి గురువారం చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంల్లఓ దివి తిరుపతి నాయుడు, దివి నరసింగరావు,దివి ప్రసాద్ రావు,తానికొండ ఆంజనేయులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ప్లకార్డులతో నిరసన

ప్రజాశక్తి-కోవూరు :నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ ఆర్టీసీనెల్లూరు జోనల్ వర్క్‌షాపులో గురువారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జోనల్ వర్క్‌షాపు రాష్ట్ర కార్యదర్శి ఎం. ఎల్లయ్య మాట్లాడారు. ఎన్ఎంయు నేతలు ఎస్ సాజుద్దీప్, డీఐఎన్ రెడ్డి, కె. సుధాకర్‌రెడ్డి, కె, రవీంద్ర, ఆర్పీ భాస్కర్‌రావు, కెఎస్ రావు, డి. దయాకర్, బీఎంజీ రమణ, తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి - కొడవలూరు :ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు మండలం లోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నట్లు టిడిపి కార్యకర్త బండి కిరణ్ చెప్పారు. ఆయన గురువారం తన నివాస గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండలంలోని ఎస్సీ ఎస్టీ బీసీ కాలనీలో తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టి కి తీసుకెళ్లి అధికారుల ద్వారా సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

బధిరుల ఆశ్రమ పాఠశాలలో

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

బుచ్చి రెడ్డి పాలెం ప్రగతి చారిటబుల్ ట్రస్ట్ బధిరుల ఆశ్రమ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు పాఠశాల యాజమాన్యం ప్రకాష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలబాలికలకు ప్రత్యేకమైన హాస్టల్ ఉందని, నెల్లూరు జిల్లా వాసులకు పాఠశాలలో ప్రవేశానికి అర్హులన్నారు. వివరాలకు 9989346709, 9248651399 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

ఎస్‌సి వర్గీకరణ సమస్యకు పరిష్కారం : టిడిపి

ఆర్డినెన్స్ జారీపై హర్షం

ప్రజాశక్తి-కందుకూరు

ఎస్‌సి వర్గీకరణకు ఆర్డినెన్స్ జారీ చేయడంపై పలువురు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కందుకూరు నియోజకవర్గ టిడిని కార్యాలయంలో గురువారం పలువురు టిడిపి నాయకులు విలేకర్లతో మాట్లాడారు. ఎస్‌సిలను ఏ బి సి డి లుగా వర్గీకరించాలనే డిమాండ్ తో మందా కష్ణ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పేరుతో ఉద్యమాన్ని మొదలుపెడితే ఆనాటి నుండే ఎస్సీ వర్గీకరణకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని ప్రకటించడమే కాకుండా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 1999 - 2004 మధ్యకాలంలో ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీలను ఏ బి సి డి లుగా వర్గీకరించి ఎస్సీల మధ్య విభేదాలు లేకుండా విద్య ఉద్యోగ రంగాలలో సమన్యాయం చేశారన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని సుప్రీంకోర్టు ద్వారా వర్గీకరణను రద్దు చేయించిందన్నారు. తద్వారా మలిదశ ఉద్యమాన్ని మొదలుపెట్టిన మంద కష్ణ మాదిగ కు చంద్రబాబు నాయుడు సహకారం అందించి మాదిగలకు అండగా నిలిచారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసి సమన్యాయం చేయాలనే ఆలోచనతో డాక్టర్ రాజీవ్ రంజాన్ మిశ్రా తో ఏకసభ్య కమిషన్ ను నియమించడం ద్వారా ఉమ్మడి 13 జిల్లాలలో పర్యటించిన కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన వెంటనే ఎస్సీలను ఏ బి సి మూడు గ్రూపులుగా క్యాబినెట్ ఆమోదంతో ఆర్డినెన్స్ ద్వారా వర్గీకరణ చేయడం శుభపరిణామమన్నారు. ఈ నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు , కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు టిడిపి ఎస్‌సి నాయకులు ధన్యవాదాలు తెలిపారు. కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు ,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య ,నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, , ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ, గుడ్లూరు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు తాటిపర్తి రామకష్ణ , మాజీ ఎంపీపీ కావలి ఏసుదాసు , పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పులి నాగరాజు ,తెలుగుయువత అధ్యక్షులు బద్దిపూడి శిఖామణి , అక్కిలగుంట ప్రకాశం , ఆలూరి ఆనంద్ , సుదర్శి శ్యామ్ ఉన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : ప్రాజెక్టు అర్బన్ బీసెక్టార్ లోని శ్రీరామ్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ్ ప్రోగ్రామ్ గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఒ కె శర్మిష్ట పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ బాలింతలలో గర్భిణులు, చిన్నారులలో పౌష్టికాహారం లోపాన్ని నివారించడం, వెయ్యి రోజుల సంరక్షణ పై తగిన సూచనలు చేశారు. సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, అంగన్ వాడీ కార్యకర్తలు ఎన్ ఝాన్సీ రాణి ,శారదా, పద్మావతి, ఇందిరా, ఉషారాణి,ఏ అరుణ, కె అరుణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు : సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఫీల్డ్ ఆఫీస్ ,ఐసిడిఎస్ ప్రాజెక్ట్, నెల్లూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో కల్లూరు పల్లి హౌసింగ్ బోర్డు ఇందిరమ్మ కాలనీలో గల అంగన్వాడి సెంటర్ నందు పోషణ్ పక్వాడ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఓ కే లక్ష్మీదేవి మాట్లాడుతూ పోషణ్ అభియాన్ శిశువు జీవితంలోని మొదటి 1000 రోజుల పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను , పోషణ్ ట్రాకర్ యొక్క ఉపయోగాన్ని తెలిపారు. క్షేత్ర ప్రచార సహాయకులు పి హరికష్ణ మాట్లాడారు. పౌష్టికాహార ప్రదర్శన, గర్భవతులకు సీమంతాలు, పౌష్టికాహార కిట్లను అందజేవారు. అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు ఉన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : అంగన్వాడీ కేంద్రాల్లో చదివే చిన్నారులకు ఆట పాటలతో కూడిన మెరుగైన విద్యను అందిస్తున్నామని, ఈ కేంద్రాలను తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ జ్యోతి అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని చుండుగుంట అంగన్వాడీ పాఠశాలలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ప్రసన్న, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



కందుకూరులో..



అధ్యాపకులను సన్మానిస్తున్న ప్రిన్సిపల్ నాగూర్ వలి

అధ్యాపకులకు సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు తమ అనుభవాన్ని ప్రదర్శించి, కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు 100శాతం మార్కులు సాధించేవిధంగా తర్ఫీదునిచ్చిన అధ్యాపకులను గురువారం ప్రిన్సిపల్ నాగూర్ వలి సత్కరించారు. గణితంలో 75కి75 మార్కులు, భౌతిక శాస్త్రంలో 60కి60 మార్కులు, వక్ష శాస్త్రం, జంతు శాస్త్రాలయందు 60కి 60 మార్కులు, ఒకేషనల్ కోర్సులలో 50కి 50 మార్కులు, ఇతర సబ్జెక్టులలో అత్యధిక మార్కులు సాధించుటకు కషి చేసిన అధ్యాపకులందరి

మిరప ధరలు ఢమాల్..

ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :మార్కెట్లో మిర్చి ధరలు తగ్గాయి. కింటా మిరపకాయలు రూ. 18 వేల నుంచి రూ. 9వేలకు పడిపోవడంతో మిరప సాగు రైతులు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది గుంటూరు మార్కెట్లో రు. 30 వేల వరకు ధర పలికింది. గత ఏడాది మిరప ధరలు ఆశాజనకంగా ఉండడంతో ఈ ఏడాది రైతులు విస్తారంగా మిరప సాగు చేపట్టారు. ఎకరానికి రూ. లక్ష నుంచి లక్షన్నర వరకూ పెట్టు బడి పెట్టారు. సుమారు 1200 ఎకరాల్లో మిరప సాగైంది. ఆరంభం నుంచి మిరప తోటలో తెగుళ్ల సోకడంతో తెగుళ్ల నివారణ కోసం భారీ ఎత్తున మందులు పిచికారి చేశారు. అయినా తెగుళ్ల అదుపులోకి రాకపోవడంతో దిగుబడులపై ప్రభావం పడింది. ఎకరానికి 40 క్వింటాలు మిరపకాయలు దిగుబడులు రావాల్సి ఉండగా, కేవలం 10 క్వింటాల లోపలే మిరప దిగుబడులు వచ్చాయి. దీనికి తోడు మార్కెట్లో మిరప ధర అమాంతంగా పడిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు 20 రోజుల కిందట గుంటూరు మార్కెట్లో క్వింటా రూ. 18000 ధర పలకడంతో కొంతమంది రైతులు మిరపకాయలను గుంటూరు మార్కెట్‌కు తరలించారు మార్కెట్లో వెంటనే కొనుగోలు చేయకపోవడంతో మిరపకాయలు అమ్మకాల కోసం అక్కడే రెండు మూడు రోజులు రైతులు నిరీక్షించారు. రోజు రోజుకూ మిరప ధరలు తగ్గిపోతుండటంతో వారంతా ఆందోళన చెందుతున్నారు. మిరపకాయలు కొనుగోలు మార్కెట్లో బుధవారం నాటికి క్వింటా ధర రూ. 9వేలకు పడిపోయింది. ఏకాబికిన గుడ్లూరులో 400 మంది రైతులు మిరప సాగు చేపట్టారు. ధరలు పడిపోవడంతో వారంతా ఆందోళన చెందుతున్నారు.



బిటిఎ నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు : మెరిట్ కం రోస్టర్ విధానంలోనే ప్రమోషన్లు కల్పించాలని బిటిఎ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం కలెక్టరేట్ ఎదుట బిటిఎ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. బిటిఏ జిల్లా శాఖ అధ్యక్షులు మణి సుబ్బు అధ్యక్షత వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రమోషన్లలో కొనసాగిస్తున్నటువంటి మెరిట్ కం రోస్టర్ విధానాన్ని కొనసాగించాలన్నారు. ఇంకా బిటిఎ రాష్ట్ర వ్యవస్థాపకులు నూకల పాటి రమణయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోజ్ మాట్లాడారు. బి టి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్, లక్ష్మయ్య, బీసీ చెంచయ్య, చిన్నయ్య , ఎజ్రా,అనపల్లి శ్రీనివాసులు, పవన్ కుమార్ ,రాజశేఖర్, రాంబాబు , బాబు , నరసింహులు, రఘు రామయ్య, డానియల్,కష్ణ , శివ కష్ణ,యేసయ్య,కొమ్మల కష్ణయ్య, పద్మ , జయ లక్ష్మీ, హరి, శివరామయ్య ఉన్నారు.



పగలే వెన్నెలాయే..


ప్రజాశక్తి-సైదాపురం : సైదాపురం మండలం మర్లపూడి గ్రామం పంచాయతీ కార్యాలయం వద్ద విద్యుత్ అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా పట్టపగలే వీధి దీపాలు వెలుగడం కనిపించింది. ఇది వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతోంది. దీంతో విలువైన విద్యుత్ వథా అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను విద్యుత్ సిబ్బంది పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. మండలంలో చాలా గ్రామాల్లో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతుండడంతో వందలాది యూనిట్లు విద్యుత్ వథా అవుతున్నది. ఫలితంగా విద్యుత్ శాఖ గ్రామ పంచాయతీలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ప్రత్యేక లైన్ లు ఆన్ఆఫ్ స్విచ్‌లను ఏర్పాటు చేస్తేనే ఈ సమస్యకు పరిష్కారం అధికారులు స్పందించి గ్రామాలలో వీధిలైట్లకు ప్రత్యేక లైన్ ఏర్పాటు చేసి ఆన్ ఆఫ్ స్విచ్‌లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



పగటిపూట లైట్ వెలుగుతున్న దృశ్యం

పాఠశాల భవన నిర్మాణాలు పరిశీలన

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్మాణంలో ఉన్న భవనాల సముదాయాన్ని జిల్లా సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటసుబ్బయ్య, జిసిడిఒ మమత గురువారం ఆకస్మికంగ తనిఖీ చేశారు. గుడ్లూరు ఉన్నత పాఠశాల ఆవరణంలో అపరాశులతో నిర్మాణంలో ఉన్న సర్వేపల్లి రాధాకష్ణ పేరుతో మండల స్టోరేజీ పాయింట్ గదులను పరిశీలించారు. ఆ గదులను స్ట్రాంగ్ రూములుగా ఉపయోగించాలని ఉన్నతాధికారులు ఎంఈఓ గోవర్ధన్ ను ఆదేశించారు. జిల్లా ఉన్నత పాఠశాలలో ఎంపి నిధులతో నిర్మాణంలో ఉన్న కెమిస్ట్రీ ల్యాబ్ గది ప్లే గ్రౌండ్ గ్రంథాలయం భవనం నిర్మాణ పనులు పనులు నాణ్యత పై పరిశీలించారు. గుడ్లూరు మెయిన్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో అర్ధాంతరంగా ఆగిపోయిన నిర్మాణ పనులను అధికారులు పరిశీలించారు. కేజీబీవీ పాఠశాల ని తనిఖీ చేశారు. ప్ర ధానోపాధ్యాయులు రామ్మోహన్ ఏఈ వేణుగోపాల్ గ్రామ పెద్దలు పువ్వా డి వేణుగోపాల్ మాజీ సర్పంచి మేకపోతులు రాఘవయ్య ఉన్నారు.





నిరాహారం చేస్తున్న దృశ్యం

మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-కావలి: సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం మున్సిపల్ పారిశుధ్య కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఓ ఎం. వంశీ కృష్ణకు అర్జీని సమర్పించారు.అనంతరం సిఐటియు పట్టణ కార్యదర్శి వై. కృష్ణమోహన్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల ఆప్కాస్ రద్దు చేసి ప్రయివేటు ఏజెన్సీలు పెట్టే ఆలోచనను వెంటనే ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. కార్మికులను ప్రయివేటు ఏజెన్సీలకి అప్పగిస్తే, కార్మికులు అనేక ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటున్నారు. క్రమంగా జీతాలు కూడా వచ్చే పరిస్థితి ఉండదని, గతంలో ప్రైవేటు ఏజెన్సీల ద్వారా కార్మికులు చాలా ఇబ్బంది పడ్డారన్నారు. ఇప్పుడు మరలా ఆ విధానాన్ని తీసుకురావడం రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలన్నారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేయకుండా కార్మికులకు ఉన్నటువంటి భద్రత తీసేస్తూ ఉండడం ఆశ్చర్యకరమన్నారు. కూటమి ప్రభుత్వం కార్మికుల సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని చెప్పి,అధికారంలోకి వచ్చి, ఇప్పుడు కార్మికులను ఇబ్బందుల్లోకి గురి చేసే విధానాలను తీసుకొస్తామని చెప్పడం చాలా దారుణమన్నారు.ఆప్కాస్ రద్దు చేసే ఆలోచన ప్రైవేటు ఏజెన్సీలను పెట్టేటువంటి ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం విరమించు కోవాలన్నారు. కార్మికుల రిటైర్మెంట్ వయసు పరిమితి 62 సంవత్సరాలకు పెంచాలన్నారు.రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను ఒకరికి పని కల్పించాలన్నారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్మికులకు ఇబ్బంది కలిగే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తే పెద్ద ఎత్తున మున్సిపల్ కార్మికుల పోరాటాలు కొనసాగిస్తారన్నారు. పోరాటాల ద్వారానే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య, సిఐటియు నాయకులు జై మధుసూదన్ రావు, తురక శీనయ్య, బిడదల మహేష్, ఒంగోలు రమేష్, యూనియన్ నాయకులు కావలి బాబు, ఎం. బాలయ్య, జలదంకి శీనయ్య, మహిళా నాయకులు పరుసు చిన్నమ్మ, లేటు రాజ్యలక్ష్మి, అప్పాలి జ్యోతి, నారాయణమ్మ, సుకన్య తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

లేగ దూడల ప్రదర్శన

ప్రజాశక్తి-దుత్తలూరు: మండలంలోని నందిపాడు పశువైద్యశాల పరిధిలో రాచవారి పల్లి గ్రామంలో రాష్ట్రీయ గోకుల మిషన్ కార్యక్రమంలో భాగంగా పశుసంవర్ధక శాఖ, జిల్లా పశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మేలు జాతి లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి శాఖ విస్తరణ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, దుత్తలూరు ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్ చంద్రశేఖర్ రెడ్డి , నందిపాడు ఇన్‌ఛార్జి పశువైద్యాధికారి డాక్టర్ ఎస్కే రఘువేంద్ర, పశు సంవర్ధక శాఖ సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా పశుగణాభివృద్ధి శాఖ విస్తరణ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, మాట్లాడుతూ లేగ దూడల పోషణ యాజమాన్యం మొదలగు విషయాల గురించి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరించి రైతులకు అవగాహన చేకూర్చారు. ఈ ప్రదర్శనలో భాగంగా పాడి రైతులు పోషిస్తున్నటువంటి లేగ దూడలలో మేలు జాతి దూడలను ఎంపిక చేసి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ప్రతి ఒక్క పాడి రైతుకు కూడా ప్రోత్సాహకాలను , దూడలకు అవసరమైనటువంటి మందులను అందించారు.కార్యక్రమంలో ఐడే కొండారెడ్డి, సీడ్స్ సిబ్బంది వేణు గ్రామ రైతులు పాల్గొన్నారు.

భూముల కోసం దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-కొడవలూరు: భూమి లేని నిరుపేదలు భూముల కోసం తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి చెప్పారు. ఆమె గురువారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భూములు కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్జీలను పరిశీలించి అర్హులైన వారికి అసైన్మెంట్ కమిటీ ద్వారా భూముల ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని భూమి లేని నిరుపేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీపీ గాలి జ్యోతి అధ్యక్షతన గురువారం నాడు సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన అధికారులు ఒక్కొక్కరు వారి వారి డిపార్ట్మెంట్ గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ఎక్కడ కూడా ప్రజలకు నీటి సమస్య లేకుండా చూడాలని అలాగే విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడకుండా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ శ్రీనివాసులు ఆర్డబ్ల్యుఎస్ ఏఈ జగదీష్ హౌసింగ్ ఏఈ ముక్తర్ భాష సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

ప్రజాశక్తి-బిట్రగుంట: వక్ఫ్ బోర్డ్ చట్టం సవరణ బిల్లు పై సుప్రీం కోర్టు తీర్పును సోదరు లు స్వాగతిస్తారని ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నూరుద్దీన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా షేక్ నూరుద్దీన్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ బిల్లు సవరణ బిల్లుపై సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి ఒక వారంలోపు కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ముస్లిముల హక్కులను కాజేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లు యథావిధిగా కొనసాగించాలని, ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డు నందు ఎలా నియమిస్తారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. వక్ఫ్ బోర్డు ఏదైనా దానం చేయాలన్న వాళ్లు నాలుగు సంవత్సరాలు పాటు ఇస్లాం మతాచారాల పాటించాలని ఆదేశించడం తప్పుగా భావించింది. దానం చేయడానికి మత ఆచారాలు పాటించడం ఎందుకు అని ప్రశ్నించింది. వక్ఫ్ బోర్డును యథావిధిగా కొనసాగించాలని ఆ మేరకు కౌంటర్ దాఖలు చేయాలని చెప్పి కేంద్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసింది. సుప్రీంకోర్టు నిర్ణయంతో దేశ ప్రజలు మైనార్టీలు, న్యాయ వ్యవస్థ పై విశ్వాసాన్ని కలిగి ఉన్నారన్నారు.కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ జహీర్,సుభాని నవాజ్, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల మంజూరుకు వినతి

ప్రజాశక్తి-ఉదయగిరి: గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులకు ఇళ్ల స్థలం ఇప్పించాలని ఎంపిడిఒ అప్పాజీకి పారిశుధ్య కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గురువారం ఎంపిడిఒకు సిఐటియు నాయకులు గడ్డం నాగేశ్వరరావుతో వారు కలిసి వినతిని అందజేసి వారు మాట్లాడారు.గ్రామ పంచాయతీలో పర్మినెంట్ స్వీపర్లు ముగ్గురు, పార్ట్ టైం పిడబ్ల్యూఎస్ ఆపరేటర్ ఒకరు, కాంట్రాక్ట్ పిడబ్ల్యూఎస్ ఆపరేటర్లు ఎనిమిది మంది, ఇరవై ఒక్క మంది కాంట్రాక్ట్ స్వీపర్లు మొత్తం ముప్పై మూడు మంది పని పనిచేస్తున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఒకే ఇంట్లో కొన్ని కుటుంబాలు కలిసి ఒకే ఇంటిలో అందరూ కలసి నివసిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలు గా పంచాయతీ కార్మికులు అర్జీలు ఇస్తున్న వాటి గురించి ఎవరు పట్టించుకోలేదన్నారు. పంచాయతీ కార్మికులు చాలీచాలని జీతాలతో జీవనం గడుపుకుంటున్నామన్నారు. ఇటీవల ఎంపీడీఓ కార్యాలయం లో జరిగిన సాధారణ సర్వసభ సమావేశం కు శాసన సభ్యులు కాకర్ల సురేష్ పంచాయతీ కార్మికులకు ఇళ్ల స్థలాలు, కాలనీలు శాంక్షన్ చేయిస్తామని తెలిపారు. సమస్యను ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పేద కార్మికులకు ఇళ్ల స్థలాలు, కాలనీలు శాంక్షన్ చేయించాలని కోరారు.

క్రికెట్ విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-కావలి: మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి జెడ్పి గ్రౌండ్‌లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో మీకోసం క్రికెట్ ట్రోఫీని గెలుపొందిన ముసునూరు వారియర్ టీమ్ సభ్యులకు గురువారం ఎంఎల్ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అభినందనలు తెలిపారు. అనంతరం ట్రోఫీ, మెడల్, సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్ర మంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడల్లో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్ర,దేశ ప్రతిష్టను పెంపొందించాలన్నారు. విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తూ హితవు పలికారు.మీకోసం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ కుమార్, రాయపాటి మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న క్రీడా నైపుణ్యా లని గుర్తించి, అటువంటివారిని ప్రోత్సహించడంలో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించామన్నారు. ఈ టోర్నమెంట్లో పోటాపోటీగా అన్ని టీంలు పోటీ పడగా అంతిమంగా ముసునూరు వారియర్స్ టీం అన్ని విభాగాలలో చక్కగా రాణించి విజయం సాధించిందన్నారు. మీకోసం ట్రోఫీని అందు కోవడం చాలా సంతోషకరమఅన్నారు. ట్రోఫీని గెలుపొందిన ముసునూరు వారియర్స్ టీంకు కావలి అభివృద్ధి ప్రదాత, నిత్య ప్రజా సేవకుడు,క్రీడలను ప్రోత్సహించే కావలి ఎమ్మెల్యే ట్రోఫీని,మెడల్స్ ను, సర్టిఫికెట్స్ ను ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో రాజ్ కుమార్ చౌదరి, టోర్నమెంట్ నిర్వహించిన డానియల్ బాబ్జి, ఎంపైర్స్ గా వ్యవహరించిన ఆర్.డి.ఎస్ నికిత్,ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యులకు ఆదర్శప్రాయుడు డాక్టర్ రామ్

ప్రజాశక్తి-కావలి

కీర్తిశేషులు డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి (రామ్) సమాజంలో నిరుపేదలకు వైద్య సేవలు అందించి, వైద్య వృత్తికి వన్నె తెచ్చి,వైద్యులకు ఆదర్శ ప్రాయుడై నాడని డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి తెలిపారు. డాక్టర్ రామచంద్రారెడ్డి నెల్లూరు జిల్లా అలగానిపాడులో జన్మించి, డాక్టర్ గా విద్యను అభ్యసించి,ప్రజా వైద్యశాలను నెల్లూరులో ఏర్పాటుచేసి, ఎంతోమంది పేదలకు వైద్య సహాయం అందించిన మహానుభావుడని కొనియాడారు. పట్టణంలోని ఇస్లాం పేటలో అంగన్వాడి కేంద్రాల ఆవరణలో డాక్టర్ రామచంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా లోక్ అదాలత్ సభ్యులు ముడిగండ్ల మాలకొండా రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రామ చంద్రా రెడ్డి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని, నిరుపేదలకు వైద్య సేవలు అందించాలని, జీవితాంతం కృషి చేసిన మహానుభావుడని వారి సేవలను కొనియాడారు. డాక్టర్లుగా కొంతమందికి బేర్ ఫుట్ డాక్టర్లుగా ట్రెనింగ్ ఇచ్చి, గ్రామీణ ప్రాంత ప్రజానీకానికి వైద్య సేవలు అందించాలని వారికి వైద్య విజ్ఞానం అందించారు. వైద్య వృత్తికి వన్నెతెచ్చిన మహానుభావుడని యువ డాక్టర్లు వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు వైద్యసేవలు అందించాలన్నారు. తద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో సాయి పేట గిరిజన సహకార సంఘం అధ్యక్షులు జయంపు కనకయ్య, అంగన్వాడి కార్యకర్తలు శ్యామల, అరుణ, మంజుల, గర్భిణులు, మహిళలు పాల్గొన్నారు తదనంతరం ఉచితంగా టానిక్‌లు అందజేశారు.



టానిక్‌లు అందజేస్తున్న దృశ్యం

అసత్య ప్రచారాలతో మభ్య పెట్టొద్దు

ప్రజాశక్తి-కోవూరు

వైసిపి బతుకంతా ఫేక్ ప్రచారాలే. 2019 కి ముందు వైసిపి పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో టిటిడి కి చెందిన పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందని పెద్ద ఎత్తున ప్రచారం చేశారని నెల్లూరు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి గురువారం కోవూరులోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత దాని గురించి మాట్లాడలేదని నేడు మరలా టిటిడి గోశాలలో గోవులు మృతి చెందాయిని టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణా కరరెడ్డి ద్వారా దుష్ప్రచారం మొదలెట్టారన్నారు. సీపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ నిన్న టిటిడి గోశాలను సందర్శించి,అక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించారు. గోశాల నిర్వహణ చాలా బాగుందని,గోవులు సహజ మరణాన్ని అసహజ మరణాలుగా చిత్రీకరించడం సరికాదన్నారు.గోశాల పై విషప్రచారం తగదని చెప్పారు.దీనిని బట్టి వాస్తవాలను వైసిపి ఏ విధంగా వక్రీకరిస్తుందో ప్రజలు గమనించాలని మార్చి2021 నుండి మార్చి 2024 మధ్య వైసిపి పాలనలో గోశాలలో అనేక అక్రమాలు జరిగాయి.నాటి పాలకులు చనిపోయిన గోవులు లెక్కలు దాశారు. గోశాలలో జరగవలసిన అక్రమాలు అన్ని వైసిపి ప్రభుత్వం హయంలో జరగగా టిడిపి పాలనలో జరిగినట్లు చిత్రీకరిస్తున్నారు.వాటిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను బయట పెట్టాలని ప్రజలు చిత్తుగా ఓడించినా వైసిపి పార్టీ నాయకులకు బుద్ధి రాలేదు. ఫేక్ ప్రచారాలతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని.ప్రజలు వాస్తవాలు గ్రహించి వైసిపి నాయకుల వలలో పడొద్దన్నారు



మాట్లాడుతున్న చేజర్ల వెంకటేశ్వర్ల రెడ్డి

అసంపూర్తి స్కూల్ భవనాలు పూర్తి చేయండి

ప్రజాశక్తి-వరికుంటపాడు

: మండలంలోని 24 గ్రామపంచాయతీలలో అసంపూర్తిగా ఉన్నటువంటి స్కూలు భవనాలను పూర్తిచేయాలని స్టాండింగ్ కమిటీ సమావేశంలో జెడ్‌పిటిసి రావిళ్ల నాగేంద్ర కోరారు. నెల్లూరులోని జెడ్పి హాల్లో స్టాండింగ్ కమిటీ సమావేశం గురువారం జెడ్పి చైర్మన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో విద్య వైద్యం సలహా కమిటీ సభ్యులు, జెడ్‌పిటిసి రావిళ్ల నాగేంద్ర పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో సరైన మందులు లేవని ఎండల తీవ్రత అధికంగా ఉందన్నారు. వైద్యశాలల్లో మందులు ఎక్కువగా ఉండేలా చూడాలని కోరారు. అనంతరం జెడ్పి చైర్మన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్నటువంటి పాఠశాలల భవనాల కోసం 20 శాతం నిధులు విడుదల అయ్యాయని తెలిపారు.మిగిలిన నిధులు కూడా త్వరలో విడుదలవుతాయని హామీ ఇచ్చారన్నారు

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు డివిజనల్ విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద మజ్జిగ, మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.సిఐటియు యూనియన్ ఉద్యోగస్తులు..విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం ఎదుట ప్రారంభించిన ఈ చలివేంద్రం ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.చిన్నస్వామి నాయక్, డివిజన్ లోని ఏఈలు ముఖ్య అతిథిలుగా విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు.. ఎండలు తీవ్రంగా ఉండడంతో విద్యుత్ శాఖ కార్యాలయం వద్దకు వచ్చే వినియోగదారులు, విద్యుత్ సిబ్బందికి ఉపయోగకరంగా ఈ చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఎండాకాలం పూర్తయ్యేవరకు ఈ చలివేంద్రాన్ని కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో యుఇఇయు నాయకులు జీ.వి. శివప్రసాద్, కే. హజరతయ్యా, షేక్. మస్తాన్, ఎస్.విజయరామిరెడ్డి, ఎం.ప్రతాప్ రెడ్డి, లక్ష్మీ నరసింహారెడ్డి, సిహెచ్ ఓంకారం, ఎల్ఐ బ్రహ్మానందం తో పాటు బీఎస్పీ)యూనియన్ నేత కొండలరావు, బిఎంఎస్ యూనియన్ నేత నాగులపాటి శివారెడ్డి, టి ఎన్ టి యు సి నాయకులు శ్రీనివాసరెడ్డి, వైయస్సార్ యూనియన్ నాయకులు పద్మా రెడ్డి తదితరులు హాజరయ్యారు..



పాఠశాలను యథావిధిగా కొనసాగించండి..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండల పరిధిలోని ఉర్దూ పాఠశాలలో కొన్ని తరగతులను, తొలగించి పక్కనే ఉన్న హిందూ పాఠశాలను కలపడం జరుగుతుందని ఓ నోటీసు ద్వారా మాకు తెలిసి వచ్చింది. వేరొక పాఠశాలకు తరగతులను మార్చుటకు, ఒప్పుకోమని ఆ పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రులు, ముస్లిం నాయకులు పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..75 సంవత్సరాల చరిత్ర గల ఉర్దూ పాఠశాలను, ఇప్పుడు కొత్తగా ఏర్పడినటువంటి కూటమి ప్రభుత్వం కొత్త నిర్ణయాలతో, కొన్ని క్లాసులను వేరే చోటకు మార్చడం లాంటి దురుద్దేశ పనులు చేస్తుందన్నారు. మా గ్రామంలో అధికంగా ముస్లిం మైనారిటీ కుటుంబీకులు ఉన్నామని వారికంటూ ఒక పాఠశాలను ఏర్పాటు చేశారు. సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నటువంటి ప్రభుత్వం ఒకసారి పునరాలోచించి నిర్ణయాన్ని తీసుకోవాలి. లేకపోతే నిరసన లాంటి కార్యక్రమాలు చేపట్టడానికి తాము సిద్ధంగా ఉన్నామని సిపిఎం మండల కార్యదర్శి నిస్సార్ అహ్మద్ ఎద్దేవా చేశారు. అనంతరం స్థానిక ఎంఇఒ ఆఫీస్, మండల అభివృద్ధి అధికారికి అర్జీలు సమర్పించారు.ఇకనైనా ఉన్నతాధికారులు ఈ విషయాన్ని గమనించి, నిర్ణయాలు తీసుకోవాలని ఆ స్కూల్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉర్దూ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ షానవాజ్, సిఐటియు నాయకులు గయాజ్, టిడిపి నాయకులు, సిపిఎం నాయకులు అస్లాం తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-వరికుంటపాడు: స్థానిక వెలుగు కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ కమిటీ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో వ్యవసాయంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రాబోయే ఖరీఫ్ సీజన్లో ప్రకృతి వ్యవసాయం శ్రద్ధ వహించేలా రైతులకు అవగాహన కల్పించాలని ప్రకతి వ్యవసాయ కమిటీ ఉదయగిరి ఏరియా మాస్టర్ ట్రైనర్ రామ్మోహన్ రావు అన్నారు. ప్రకృతి వ్యవసాయం, సెర్ప్, వ్యవసాయ శాఖల సిబ్బంది సమన్వయంతో ప్రకృతి వ్యవసాయ రైతులను గుర్తించి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. కిచెన్ గార్డెన్, వివిధ రకాల కాషాయాలు, తెగుళ్ల నివారణ , పంట పెరుగుదల, పంచగవ్య, సప్తధాన్యంకశ కషాయాలు, వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వేణు గోపాల్, ఏపిఎం సుధాకర్, వ్యవసాయాధికారి రవి కుమార్, ఎస్ఐ రఘునాథ్, సి.హెచ్.ఓ. రాజశేఖర్, సీసీలు జానకమ్మ, హాబీబ్, ప్రమీల, చిన్న అప్పన్న, లాజర్, అకౌంటెంట్ భాను, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంధ యువకుడికి చేయూత

ప్రజాశక్తి-కావలి: చేని.సురేంద్ర అనే యువకుడు పుట్టుకతోనే అంధుడు.బీద కుటుంబం,తండ్రి చిన్నప్పుడే చనిపోయాడు.అలాంటి పిల్లవాడికి చిన్నప్పటి నుంచి తెలివితేటలు, చదువుకోవాలన్న కోరిక చూసి స్పందించిన కావలి జనసేన వీరమహిళ కొప్పుల లక్ష్మి కుర్రాడిని. నవజీవన్ బ్లైండ్ స్కూల్, తిరుపతి హాస్టల్ లో చేర్పించి ఎల్.కే.జీ నుండి డిగ్రీ వరకు తన సొంత డబ్బులతో చదివించి ఈ రోజు డిగ్రీ పూర్తి చేయించే వరకు చేయూతనివ్వడం మరీముఖ్యంగా లక్ష్మికి అతను తన బంధువు, కులం కాకపోయినా కేవలం మానవతా దృక్పథంతో సాయం చేయడం హర్షణీయం. ఈ యువకుడు అన్నిట్లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణమవుతు వచ్చాడు. ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ వీరాభిమాని ఒకసారి కలవాలని కోరిక మేరకు కావలి జనసేన పార్టీ కార్యాలయానికి వచ్చి ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్‌ని కలసి, అతని కోరిక తెలిపాడు. అతని కోరికమేరకు తప్పక ప్రయత్నం చేస్తానని అళహరి సుధాకర్ మాట ఇచ్చారు. ఇదే సందర్భంగా ఆ కుర్రవాడికి ఆర్థిక సహాయం చేశారు. అదేవిధంగా ప్రభుత్వం తరపున అంధ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని వాటికి తప్పక అప్లై చేయమని ఉద్యోగం వస్తుందని ఆ కుర్రవాడికి సలహా ఇచ్చారు. కార్యక్రమంలో వారి అమ్మ చేని శ్రీదేవి, జనసేన వీర మహిళలు యాజ్ఞా. లక్ష్మి, ప్రసన్న, లక్ష్మి, సాదు శ్రీధర్, రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణకు కేబినేట్ ఆమోదంపై హర్షం

ప్రజాశక్తి-కావలి: ఎస్‌సి వర్గీకరణకు రాష్ట్ర కేబినెట్ ఆమోదించడం చాలా శుభపరిణా మం అని నెల్లూరు పార్లమెంట్ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు కాకి ప్రసాదరావు తెలియజేశారు. కావలి టీడీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు గతంలో 2000 సంవత్సరం లో వర్గీకరణ చేసిన ఘనత చంద్ర బాబు నాయడుదేనని అన్నారు. దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని చంద్రబాబు నాయుడు నిరూపించుకున్నారని అన్నారు. గతంలో రామచంద్రరావు కమిషన్, ఉషా మెహ్రా కమిషన్ వేసిన ఘనత చంద్రబాబు దేనని అన్నారు. మొత్తం ఎస్సీ లను 3 గ్రూపులుగా చేసి అందరికీ సమన్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసకుందన్నారు. కార్యక్రమంలో కావలి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్, కావలి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు అక్కిలిగుంట సూర్యప్రకాష్, పాల్గొన్నారు.

కారు ఢీకొని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని జాతీయ రహదారిపైబాట సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది.బాట గ్రామానికి చెందిన నల్లిపోగు చెన్నయ్య (55)రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన బొలేరో వాహనం ఢీకొనడంతో అక్కడి కక్కడే దుర్మరణం చెందాడు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ శ్రీనివాస రావు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి కారణమైన బొలేరో వాహనాన్ని బ్రాహ్మణ పల్లి టోల్ ప్లాజా వద్ద అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. మృతదేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎస్ఐ కేసు దర్యాప్తు చేపట్టారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

ప్రజాశక్తి-కోవూరు: ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యను అందిస్తున్నారని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి చెంచు లక్ష్మమ్మ అన్నారు. కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గురు వారం కోవూరు పురవీధుల్లో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు మంచి తర్ఫీదుతో పాటు ఉన్నత చదువులు చదివిన వారు విద్యార్థులకు విద్యను అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయు షరీఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి కోవూరు

మండలం, గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం నెల్లూరు, రెడ్డిస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. నందీప్‌కుమార్ మాట్లాడుతూ రక్తదానం చేయడమనేది మరొకరికి ప్రాణదానంతో సమానమని, తమ కళాశాల కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ భారీ రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో తమ కళాశాలు విద్యార్థులు పాల్గొని 300 యూనిట్ల రక్తదానాన్ని రెడ్ సొసైటీకి అందజేశా రన్నారు. రెడ్ సొసైటీ సమన్వయకర్త సీహెచ్ అజయ్ బాబు మాట్లాడుతూ రక్తదానం వలన అనేక మంది అత్యవసర పరిస్థితుల్లో ప్రాణా పాయం నుంచి బయటపడు తున్నారన్నారు. కార్యక్రమంలో వై. మురళీకృష్ణ, కుమార్, డాక్టర్ వరప్రసాద్ పాల్గొన్నారు.

లైఫ్ సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-కోవూరు :కోవూరు సబ్ ట్రెజరీ పరిధిలో మొత్తం 1479 మంది పింఛన్‌దారులు ఉన్నారని, ఇప్పటివరకు 1420 మంది మాత్రమే తమ లైఫ్ సర్టిఫికెట్లు అందజ శారని, మిగిలిన వారు కూడా అందజేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ మేరకు గురువారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇంకా 50 మంది తమ లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాల్సి ఉందన్నారు. అటువంటి వారంతా ఏప్రిల్ 22 లోగా లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలన్నారు. లేని పక్షంలో మే నెలలో వారికి వారి వారి ఖాతాలో పింఛన్ మంజూరు కాదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పింఛన్‌దారులు జీవన్ ప్రమాణ్ యాప్లో గానీ, ఎస్టీవో కార్యాలయానికి వచ్చి లైఫ్ సర్టిఫికెట్లను అందజేయాలన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

భాస్కర్‌కు సతీవియోగం

ప్రజాశక్తి-మనుబోలు: సిపిఎం వెంకటాచలం, మనుబోలు ఏరియా కమిటీ సభ్యులు మడమనూరు గ్రామం బైరపోగు చెంచు భాస్కర్ సతీమణి బైరపోగు శ్రీదేవి ()అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. ఈమె అంత్యక్రియలలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మూలి .వెంగయ్య, మంగళ పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, తిరకాల దయాకర్, కటికాల వెంక టేశ్వర్లు, తలారి దేవదానం, నెల్లూరు యాదగిరి, ఓ డూరు వెంకట కృష్ణయ్య, స్వరాజ్ బాబు, ఎస్‌కె గౌస్, తుమ్మతాటి వెంకయ్య, ఆది శేషయ్య అంత్యక్రియలలో పాల్గొన్నారు. వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు.

రెండు ఇళ్లల్లో చోరీలు

ప్రజాశక్తి-కావలి: కావలి 2 వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం పట్టపగలు రెండు ఇళ్లలో తాళాలు పగులగొట్టి మరీ చోరీలు జరిగాయి. మరో 2 ఇళ్లలో కూడా ఆగంతకులు చోరీకి ప్రయత్నించినట్లు సమాచారం. గుర్తు తెలియని ఆగంతకులు గృహస్తులు ఇళ్లలో లేని సమయం చూసి, బంగారం, వెండి నగలు పోయినట్లు 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.మరో 2ఇళ్ల వారు ఫిర్యాదు చేయలేదు. వెంగలరావు నగర్ కరెంటు ఆఫీస్ పక్కన సురే మాలకొండారెడ్డి తన భార్యతో కలిసి బ్యాంకు కు వెళ్లారు. వారి ఇంట్లో తాళం పగులగొట్టి, బీరువా తెరచి, అందులో ఉన్న 40 సవర్ల బంగారం పట్టపగలే దోచుకుని వెళ్లారు. ఇదేవిధంగా గుడల ప్రతాప్ అనే టీచర్ ఇంట్లో మనుషులు లేని సమయం చూసి, తాళాలు పగులగొట్టి, సొత్తు కోసం గాలించారు. వారికీ బంగారం దొరకలేదు. ఇంట్లో ఉన్న ఒక కే.జి. వెండిని దోచుకుని పోయారని బాధిత కుటుంబం ఫిర్యాదు చేసింది. ఈ మేరకు 2 కేసులు నమోదు చేసి, సి. ఐ.గిరిబాబు ఆధ్వర్యంలో 2వ పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



బీరువాను పగులగొట్టిన దృశ్యం

సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ మండలం, తాళ్లపాలెం పంచాయతీ మెయిన్ అంగన్ వాడీ కేంద్రంలో గురువారం "పోషణ పక్వాడా " కార్యక్ర మంలో భాగంగా కేంద్రం పరిధిలోని గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్. సూపర్‌వైజర్ విజయలక్ష్మి, గ్రామపెద్దలు శ్రీహరి, సర్పంచ్ సురేష్, కార్యకర్తలు, అరుణ, శశికళ, మల్లీశ్వరి,జానకి, జ్యోతి, ఉష, గర్భిణులు పాల్గొన్నారు.

మంత్రి నాదెండ్లకు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: తిరుమలలో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్‌ను ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్, నెల్లూరు జిల్లా నేతలు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట జనసేన నాయకులు ఉన్నారు.

ర్యాలీని విజయవంతం చేయండి

ప్రజాశక్తి-ఉదయగిరి : లౌకికవాదంలో కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ముస్లిం వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ప్రభుత్వ హైస్కూల్ నుంచి నిరసన ర్యాలీ జరుగునని జాయింట్ యాక్షన్ కమిటీ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నిరసన ర్యాలీలో కులాలకు మతాలకు అతీతంగా హిందువులు ముస్లింలు క్రైస్తవ సోదరు లందరూ కలిసికట్టుగా పాల్గొని తమ నిరసనను తెలియజేయాలని వారు పిలుపునిచ్చారు.

రేషన్ కార్డుదారులు ఈకెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి-కోవూరు: మండలానికి సంబంధించి మొత్తం పదిపంచాయతీలకు గానూ 61674 యూనిట్లు కలిగిన కార్డులు ఉన్నాయని, అందులో ఇప్పటివరకు 56777 యూనిట్లకు మాత్రమే ఈకెవైసీ పూర్తయి ందని, మిగిలిన వారు కూడా ఈ నెలాఖరులోగా చేయించుకోవాలని తహశీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరులోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ ఈకెవైసీ చేయించుకోని పక్షంలో మే నెల నుంచి వారికి రేషన్ కోటా ఇవ్వడం జరగదన్నారు. ప్రస్తుతం ఈ యూనిట్లకు సంబంధించి 579 మందిఐదేళ్లలోపు ఉన్నారని, 54 యూనిట్లు 80 సంవత్సరాలకు పైబడిన వారు ఉన్నారని, వారు మాత్రం ఈకేవైసీ చేయించుకోవాల్సిన అవసరం లేదన్నారు. మిగిలిన 4264 మంది ఈ నెలాఖరు లోగా తప్పనిసరిగా వారు రేషన్ పొందుతున్న ఈ-పాస్ మిషన్లలో తప్పక ఈకేవైసీ చేయించుకోవాలని తెలియజేశారు.

In the Court of the 3rd Addl. District Judge : Nellore
A.S.No. 71 / 2024

Kadiveti Vijayamma - Appellant
Vs
1. **Thakkolu Venaiah @ Venu** (Plaintiff) and 2 others - Respondents

Notice 1st Respondent

Thakkollu Venaiah @ Venu,
S/o **Subbaramaiah,** Working as Employee,
Resident of Door. No.25/1528,
III Cross Road, Postal Colony,
A.K. Nagar, Nellore-524004.

పై నెంబరు కేసులో అప్పిలెంట్ మీ మీద పై వారి కోర్టులో అప్పీలు దాఖలు చేసియున్నారు. సదరు అప్పీలులో మీకు నోటీసు నిమిత్తం **తే07-05-2025**దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

రామిరెడ్డి రోజారెడ్డి
అప్పిలెంట్ తరపు న్యాయవాది, నెల్లూరు.

In The Court of The Principal Motor Accidents Claims Tribunal District Judge : Nellore
M.V.O.P.No. 52 / 2020

1. Muppalla Sarada and 3 others - Claimants
Vs
1. Sadhan Barman and 2 others - Respondents

Notice

To,
R1.Sadhan Barman,
S/o **Karthik Barman,** Driver of Lorry bearing Reg. No.NL-01-N-7267 and Residing at Damrapara Village,Gossaigaon Post, Kokrajhar District, Assam State.
R2. Raj Kumar Jain, M/s. Raunak Carriers Yadav auto garage, Gurgaon, Nagaland Owner of Lorry bearing Reg.No.NL-01-N-7267.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై యాక్సిడెంట్ నష్టపరిహారము కోరుతూ పైన తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే09-05-2025** దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవల సినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కె.బి.ఎస్.మణి, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్స్ తరపు న్యాయవాది, నెల్లూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P No : 94/2024
IN
O.S No : 451/2024

సయ్యద్ మలిక .. డి.హెచ్.ఆర్
వర్సస్
ఎం.డి.షఫీ అహమ్మద్ .. జె.డి.ఆర్

జె.డి.ఆర్ చిరునామా
జే.డి.ఆర్) ఎం.డి.షఫీ అహమ్మద్
తండ్రి షేక్ సాహెబ్ జాన్,
ముస్లిం, వయసు సుమారు 62 సంవత్సరాలు,
డిప్యూటీ డైరెక్టర్ ఎంప్లాయ్ (I.D. 0706383),
నివాసం జిల్లా పరిశ్రమల కేంద్రం మరియు
సెట్నెల్ కార్యాలయం (DIC), గ్రాండ్ ట్రంక్ రోడ్,
ఇండస్ట్రియల్ ఎస్టేట్, వేదయపాలెం,
నెల్లూరు, ఆ.ప్ర 524004

పై నెంబరు దావాలో వాది దావా ప్లైంటు పరిహారం రాగోరి మీపైగిద్దలూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 2వ తేదీ మే నెల 2025 సం:లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేని చో మీ పరోక్షమునందు దావా విమర్శించి తీర్మానించ బడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

తేదీ: 16-04-2025
స్థలం : గిద్దలూరు

ఇట్లు
శ్రీ షేక్ యాసిన్ భాషా,
డి.హెచ్.ఆర్ తరుపు అడ్వకేట్,
గిద్దలూరు